క్లుప్తంగా

ఘనంగా శ్రీరాముని పట్టాభిషేకం

గుడివాడటౌన్: స్థానిక నీలామహల్ రోడ్ 11వ వార్డు ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీరామనవమి పందిరిలో బుధవారం శ్రీరామచంద్రుని పట్టాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేదపండితులు చలమలచర్ల మురళీ కృష్ణమాచార్యులు, హోమండూరి చక్రవర్తి ఆధ్వర్యంలో ఈ పట్టాభిషేక మహోత్సవం కనుల పండువగా జరిగింది. గురువారం రాత్రి 8 గంటలకు సామూహిక సరస్వతి పూజా కార్యక్రమం ఉంటుందని, పరిసర ప్రాంత చిన్నారులు ఈ సామూహిక సరస్వతి పూజలో పాల్గొనవలసిందిగా నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎన్.సత్యానందం, వన్‌టౌన్ సీఐ గోవిందరాజులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక ప్రగతికి ఇండియన్ బ్యాంక్ దోహదం

మండవల్లి: మహిళల ఆర్థిక ప్రగతికి ఇండియన్ బ్యాంక్ ఎంతగానో దోహదం చేస్తుందని ఎంపీడీఓ పి.నాగమల్లీశ్వరి అన్నారు. భారీగా రుణాలు మంజూరు చేస్తూ ఇప్పటికి రూ.100 కోట్ల వ్యాపారం జరిగిన సందర్భంగా బుధవారం ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలిపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు. మేనేజర్ బొంతు దుర్గారావు సిబ్బందికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు ఏబీఎం వి.పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

పులపర్రులో అన్నసమారాధన

మండవల్లి: శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా పులపర్రు గ్రామంలో బుధవారం జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో సయ్యపురాజు గుర్రాజు, సర్పంచ్ వేండ్ర నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు ధార రమేష్, ఉప సర్పంచ్ జయమంగళ నాగభూషణం, పెద్ద వడ్డీ మోరు శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ జయమంగళ వెంకటరమణ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ముదినేపల్లి రూరల్: రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ ఓ మహిళ మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని చిగురుకోటకు చెందిన లక్ష్మీప్రసన్న (38) వారం క్రితం భర్త రాజేష్‌తో కలిసి మచిలీపట్నం నుంచి ద్విచక్రవాహనంపై వస్తుండగా వడాలి సమీపంలో లక్ష్మీప్రసన్న చీరకొంగు ద్విచక్రవాహనం వెనుక చక్రంలోకి వెళ్లడంతో రహదారిపై పడిపోయి తీవ్ర గాయాలయ్యాయి. వైద్యం నిమిత్తం విజయవాడలోని ఓ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు బుధవారం తెలిపారు.

పాతపాటి వాసు నియామకానికి హర్షం

గుడివాడటౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షత్రియ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పాతపాటి వాసు నియామకం అభినందనీయం అని పట్టణ క్షత్రియ సేవా సమితి నాయకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహనరెడ్డికి అత్యంత ఆప్తులైన క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సర్రాజు అకాల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు తిరిగి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మంచితనానికి నిదర్శనమని అన్నారు. హర్షం ప్రకటించిన వారిలో గుడివాడ క్షత్రియ సేవా సమితి, అల్లూరి సీతారామరాజు స్మారక కమిటీ అధ్యక్షుడు కె.వీర్రాజు, కార్యదర్శి కె.శ్రీనివాసరాజు, సభ్యులు ఎస్.ఉదయ భాస్కరరాజు, ఎం.సూర్యనారాయణరాజు, సీహెచ్ నాగరాజు తదితరులు ఉన్నారు.

రైతులకు నవధాన్యాల విత్తనాలు పంపిణీ

పెదపారుపూడి: మండల కేంద్రమైన పెదపారుపూడిలో రైతులకు ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ఎన్ఎఫ్ఎఫ్ ఎంటీ సిబ్బంది అందించిన 32 రకాల నవ ధాన్యాలను ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ పొలాల్లో 32 రకాల నవ ధాన్యాలను భూమిలో వేయటం ద్వారా మొక్కలకు కావాల్సిన పోషకాలు లభిస్తాయన్నారు. రైతులు కచ్చితంగా నవ ధాన్యాలను పొలాల్లో వేసి దున్నటం ద్వారా పంట మంచి దిగుబడి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎఫ్ ఎంటీ యూనిట్ ఇన్‌చార్జి, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి గ్రామోత్సవం

వానపాముల(పెదపారుపూడి): మండలంలోని వానపాముల గ్రామంలో అలివేలు మంగా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి శత వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్వామి కల్యాణం అనంతరం అలివేలు, మంగ, శ్రీనివాసుని ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. స్వామి వార్లు ఎడ్ల బండిపై ఊరేగుతుండగా మహిళలు తమ ఇంటి వద్దకు రాగానే కొబ్బరి కాయలు, పువ్వులు, పసుపు, కుంకుమ ఇచ్చి పూజలు చేశారు. వందేళ్ల క్రితం నిర్మించిన ఈ గుడికి ప్రస్తుతం శత వార్షిక బ్రహ్మోత్సవాలు జరుపుతుండటంతో పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలు చేశారు.



చాట్లవానిపురంలో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్



చేవూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జయమంగళ వెంకటరమణ



జాన్‌పేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్



భట్లపెనుమర్రులో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్

ఆదర్శ నాయకుడు జగ్జీవన్ రామ్

ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడటౌన్: సామాన్య దళిత కుటుంబంలో జన్మించి భారత దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగిన బాబూ జగ్జీవన్‌రామ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం బాబూ జగ్జీవన్ రామ్ 115వ జయంతిని బుధవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, రూరల్ మండల అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, వైఎస్సార్ సీపీ నాయకులు వెంపటి సైమన్, కలపాల కిరణ్, మామిళ్ల ఎలీషా, సుజాత, సునీత, పెద్ద సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

- స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.
- స్థానిక ఏలూరు రోడ్‌లోని కోర్టు ప్రాంగణంలో గుడివాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి జరిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సీహెచ్ కుటుంబరావు, కార్యదర్శి సీహెచ్ వెంకట రమణ, కోశాధికారి లక్ష్మీనారాయణ, న్యాయవాదులు గంటా రమేష్ మనోహర్, సీహెచ్ రాజేంద్రప్రసాద్, పి.రామ్మోహన్, ఈశ్వరరావు పాల్గొన్నారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక గుడ్‌మన్‌పేటలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాట్ల అజయ్‌కుమార్, గంధం సైమన్‌బాబు పాల్గొన్నారు.
- గుడివాడ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూచౌక్ సెంటర్‌లో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కంచర్ల సుధాకర్, అత్తాటి సాల్మన్, టి.ప్రశాంత్ పాల్గొన్నారు.
- టీడీపీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ పట్టణ, రూరల్ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసె మురళి, డి.శ్యామ్‌కుమార్, ఎన్.సురేష్ పాల్గొన్నారు.

భట్లపెనుమర్రులో...

భట్లపెనుమర్రు(మొవ్వ): స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక సమానత్వం కోసం పోరాడిన దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ ఆదర్శనీయులని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్ కుమార్ అన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి బుధవారం మొవ్వ మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువత ఆనందోత్సాహాలతో, డీజేలతో ర్యాలీలుగా వెళ్లి పలు గ్రామాల్లో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా భట్లపెనుమర్రులో ఎంపీపీ కొండేటి ఇందిర అధ్యక్షతన జరిగిన వేడుకల్లో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రధాన కూడలిలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, పెడసనగల్లు సర్పంచ్ కె.అన్నామణి, నాయకులు కొడమంచిలి నాంచారయ్య, సీహెచ్ వెంకటరత్నం, పి.యేసురత్నం, అంగడాల సుబ్బారావు, కొండేటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గుడివాడలో కేక్ కట్ చేస్తున్న కొడాలి నాని, వైఎస్సార్ సీపీ నాయకులు

బహుజన బాంధవుడు బాబూ జగ్జీవన్‌రామ్

తోట్లవల్లూరు: బహుజన బాంధవుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా జరిగాయి. తోట్లవల్లూరు, కుమ్మమూరు గ్రామాల్లో జరిగిన వేడుకలలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పాల్గొని బాబూజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ పెనుమత్స రాధిక రూ.30 వేల వ్యయంతో అందించిన క్రికెట్, షటిల్ బ్యాట్ కిట్‌లను అనిల్‌కుమార్ యువకులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ కిలారం శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు మోర్ల రామచంద్రరావు, మండల సచివాలయాల కన్వీనర్ నడకుదురు రాజేంద్ర, సర్పంచ్‌లు పెనుమత్స రాధిక, బొమ్మారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.



తోట్లవల్లూరులో యువకులకు క్రికెట్, షటిల్ కిట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

పామర్రు: అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అణగారిన ప్రజలకు సమాన హక్కుల కోసం బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన పోరాటాలు మర్చిపోలేనివని పామర్రు శాసనసభ్యుడు కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి, చాట్లవానిపురం, అడ్డాడలో జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు బుధవారం ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 52 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా పనిచేసి కేంద్రంలో వ్యవసాయ, రక్షణ, ఆరోగ్య, రైల్వేశాఖల మంత్రిగా, ఉప ప్రధానిగా దేశం కోసం ఆయన చేసిన సేవలు అనిర్వచనీయమని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్ ఎంపీపీ ఆరుమళ్ల రమాదేవి, మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు బలుసు హరికిరణ్, అడ్డాడ సర్పంచ్ పామర్తి త్రినేత్రి, పామర్తి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. బల్లిపర్రులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పామర్రు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పెదపూడి దిలీప్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. జమీగొల్వేపల్లిలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకుడు వల్లభనేని బుల్లిబాబు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వల్లభనేని నాగేశ్వరరావు, కొల్లి గోపాలకృష్ణ, అనిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

పమిడిముక్కలలో...

పమిడిముక్కల మండలం కృష్ణాపురం, మేడూరు, పమిడిముక్కల గ్రామాల్లో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మొవ్వ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కొడాలి రాంబాబు, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సంస్కరణవాది జగ్జీవన్‌రామ్

కై కలూరు: దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన గొప్ప సంస్కరణవాది బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కొనియాడారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం జాన్‌పేటలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మెల్యే డీఎన్నార్ నివాళి అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బాలమ్మ, నాయకులు కూనవరపు సతీష్, పిల్లనగ్రోవి రఫాయిల్, కుమ్మరిగుంట మదన్, వంగలపూడి విజయకుమార్, బాషా, దండే రవి ప్రకాష్, వేల్పూరి చంద్రమోహన్, ఫిర్దోస్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆదర్శప్రాయుడు

ముదినేపల్లి రూరల్: మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని చేవూరులో బుధవారం నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంత్యుత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సయ్యపురాజు గుర్రాజు, శ్రీహరిపురం సర్పంచ్ పరసా విశ్వేశ్వరరావు, బొడ్డు చార్లెస్, కత్తి సుధీర్, రెడ్డి నాగరాజు, లింగవరపు రమేష్, రాంబాబు, భిక్షాలు, వెంకటేశ్వరమ్మ, పాములు పాల్గొన్నారు. చేవూరులో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత, సర్పంచ్ వల్లభనేని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు వెంకట్రావు, రాచూరి కుమార్, నేతల రాజేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, పలువురు దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు సేవ నాగజగన్ బాబూరావు ఆధ్వర్యంలో మండలంలోని పెనుమల్లిలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జగ్జీవన్ యూత్ అధ్యక్షుడు కత్తి ప్రభాకరరావు, మాదిగ దండోరా నాయకుడు ఏసుపోగు దానియేలు, జక్కుల విజయకుమార్, కత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

వెంట్రప్రగడలో...

పెదపారుపూడి: అణగారిన ప్రజలకు సమాన హక్కుల కోసం బాబూ జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేదని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ, భూషణగుళ్ల గ్రామాల్లోని బుధవారం బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ గోగం సురేష్, ఎంపీటీసీలు వేమూరి మోహన్, జాజుల శ్రీనివాసరావు పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్ చీకుర్తి వరప్రసాద్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ దొండపాటి రాంబాబు, సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, జువ్వనపూడి రాజు, గోళ్ళ సోమేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నేతలు జాజుల చిన్నారి, ఆల రమేష్, మద్దాలి అశోక్, సువర్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ విగ్రహానికి శంకుస్థాపన

గుడివాడరూరల్: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ చేసిన సేవలు మరువలేనివని గుడివాడ మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ కలపాల కిరణ్ అన్నారు. మండలంలోని వలివర్తిపాడు గ్రామంలో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి గ్రామస్తులకు పంపిణీ చేశారు. అనంతరం జగ్జీవన్‌రామ్ విగ్రహానికి శంకుస్థాపన చేశారు. జగ్జీవన్‌రామ్ యూత్ ఆధ్వర్యంలో గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలపాల కిరణ్ మాట్లాడుతూ దేశ ఉపప్రధానిగా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశ పెట్టిన ఘనత జగ్జీవన్ రామ్‌కే దక్కుతుందన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కాటూరి జాన్‌శామ్యూల్, గుడివాడ రమేష్, బద్రి, గుడివాడ సూర్య ప్రకాష్, జువ్వనపూడి ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆసరాతో మహిళలకు ఆర్థిక దన్ను

- ఎమ్మెల్యే డీఎన్నార్
- కైకలూరులో రూ.1154.27 కోట్ల నమూనా చెక్కు పంపిణీ
- సభకు వేలాదిగా తరలివచ్చిన మహిళలు

కైకలూరు: అక్కచెల్లెమ్మల సంక్షేమం, స్వావలంబన, సాధికారతే ధ్యేయంగా వైఎస్సార్ ఆసరా పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. ఆటపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కైకలూరు మండల వైఎస్సార్ క్రాంతిపథం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆసరా మూడవ విడత రూ.11,54,27,000 నమూనా చెక్కు పంపిణీ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా నిర్వహించారు. ఎమ్మెల్యేకు డ్వాక్రా మహిళలు ఘన స్వాగతం పలికారు. చిత్రకారులతో ఎంపీపీ అడవి కృష్ణ రూపొందించిన సీఎం జగన్, దివంగత సీఎం రాజశేఖరరెడ్డి, ఎమ్మెల్యే డీఎన్నార్ చిత్రాలు, శ్యామలా నాట్య అకాడమీకి చెందిన కురేళ్ల లక్ష్మీ జ్యోతి శిష్యబృందం ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మహిళలు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎంపీపీ అడవి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ కైకలూరు మండలంలో 1,396 గ్రూపుల్లో 14,173 సభ్యులకు ఆసరా పథకం ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. రాష్ట్ర గౌడ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి తదితరులు మాట్లాడారు. డ్వాక్రా సంఘాల నుంచి నిర్మల జ్యోతి, శాంతకుమారి తమ అభిప్రాయాలను వెల్లడించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ దండే పుష్పలత, ఉపాధ్యక్షులు కొండరాజు, వైస్ ఎంపీపీ జహీర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, మండల కో- ఆప్షన్ సభ్యుడు సోమల శ్యాంసుందర్, మండల సమైఖ్య అధ్యక్షురాలు సునీత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు, వెలుగు సీసీలు పాల్గొన్నారు.



కైకలూరు హైస్కూల్లో ఆసరా నమూనా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, అధికారులు



ఆసరా సభకు హాజరైన మహిళలు

జగనన్నే మా భవిష్యత్తు పోస్టరు విడుదల

ఈ నెల 7నుంచి ప్రారంభమయ్యే 'జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాల పోస్టర్‌ను ఎమ్మెల్యే డీఎన్నార్ డ్వాక్రా మహిళల సమక్షంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమం ఈ నెల 7 నుంచి 20 వరకు కొనసాగుతుందన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు పోస్టర్ ఆవిష్కరణ

గుడివాడటౌన్: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి పాలన అందిస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ నుండి 20వ తేదీ వరకు గృహసారథులు సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. జగనన్న పాలనలో పేద ప్రజలకు జరిగిన మేళ్లు, ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాల వలన పొందుతున్న లాభాలను లబ్ధిదారులకు వివరిస్తారన్నారు. గత ప్రభుత్వానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ఉన్న తేడాను గృహసారథులు ప్రజలకు వివరిస్తూ సంక్షేమ పథకాల అమలు తీరును తెలియజేస్తారన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి శివ సుబ్రహ్మణ్యం(చంటి), వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మండలి హనుమంతరావు, జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకట లక్ష్మీకుమారి, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, కె.ఆంజనేయ ప్రసాదు, చుండూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న నాని తదితరులు

హైదరాబాద్ వెళ్లి పింఛను అందజేత

గుడివాడటౌన్: గుడివాడ నాగవరప్పాడుకు చెందిన మహిళ కొణతం కుమారి అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లో చికిత్స పొందుతోంది. ఈ నేపథ్యంలో గుడివాడ ఒకటో వార్డుకు చెందిన వలంటీరు కర్రే రత్న ప్రియాంక బుధవారం హైదరాబాద్ వెళ్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కుమారికి పింఛను అందజేసింది. ప్రియాంక సేవలను స్థానికులు అభినందించారు.



అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట

పెదపారుపూడి: అన్ని రంగాల్లో మహిళలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, వెలుగు ఏపీఎం వసంతరావు అధ్యక్షతన వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ మండలంలో 597 గ్రూపులకు గాను 5985 మంది అక్కచెల్లెమ్మలకు సుమారు రూ.6.90 కోట్ల చెక్కును అందజేశారు. అనంతరం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, మహిళలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైస్ ఎంపీపీ పానుగుమాటి రజిని, ఎంపీటీసీలు చిగురుపాటి అశోక్‌కుమారి, వేమూరి మోహన్, చదలవాడ పద్మజ, జాజుల శ్రీనివాసరావు, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్లు చీకుర్తి వరప్రసాద్, గోళ్ళ వెంకటేశ్వరరావు, చేబ్రోలు సుజాత, సర్పంచ్‌లు ప్రత్తిపాటి హర్షవర్ధన్, అప్పికట్ల ఆశాజ్యోతి, జూపల్లి రాజేశ్వరి, గోళ్ళ సోమేశ్వరరావు, జువ్వనపూడి రాజు, పుణుకొల్లు శివరామప్రసాద్, తహసీల్దార్ వి.నాగభూషణం, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

సీఎం జగన్ మాట శిరోధార్యం

- ఎమ్మెల్యే డీఎన్నార్
- 200వ రోజుకు చేరిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం
- ప్రత్యేక అతిథిగా ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ

కై కలూరు(కలిదిండి): రాష్ట్ర శ్రేయస్సు కోసం నిత్యం పాటుపడుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని పనిచేయడం వలనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 200 రోజుకు చేరిందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కొరుకొల్లులో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో 200వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం విజయోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ముందుగా కోరుకొల్లులో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి మూడేన్నరేళ్లలో ప్రభుత్వం ద్వారా లబ్ది పొందిన కుటుంబాలకు సంక్షేమ కరపత్రాలను పంపిణీ చేశారు. గ్రామాభివృద్ధికి రూ.40 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ముఖ్య అతిథి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే డీఎన్నార్ అత్యధిక మెజారిటీతో మళ్లీ విజయం సాధిస్తారని చెప్పారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు చందన ఉమామహేశ్వరరావు, రామిశెట్టి సత్యనారాయణ, అడవి కృష్ణ, పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, జెడ్పీటీసీ సభ్యులు బొర్రా సత్యవతి, విజయనిర్మల, రాష్ట్ర హౌసింగ్, క్షత్రియ కార్పొరేషన్ల డైరెక్టర్లు గంటా సంధ్య, నంబూరి శ్రీదేవి, ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, కలిదిండి, కైకలూరు ఏఎంసీ చైర్మన్లు బొనాల బ్రహ్మాజీరావు, దండే పుష్పలత, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు తదితరులు హాజరయ్యారు.



కోరుకొల్లులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు